




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
డిసెంబరు 12, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## తొలి విడత

# 84.28% ఓటింగ్

### ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల క్యూ లైన్లు

- మహిళలలో 84.40%, పురుషులలో 84.16% ఓటు హక్కు వినియోగం
- యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికం 92.88% పోలింగ్
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యల్పం 71.79% మాత్రమే
- ఓటింగ్ ముగిసిన వెంటనే లెక్కింపు ప్రారంభం ఫలితాల ప్రకటన
- ఎస్ఈసీ కార్యాలయం నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ పర్యవేక్షణ
- భారీ ఓటింగ్ కారణంగా కొన్ని పంచాయతీల్లో కౌంటింగ్ అర్ధరాత్రి దాటి



హైదరాబాద్: రాష్ట్రంలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి పెద్ద ముప్పు లేకుండా శాంతియుతంగా ముగిశాయి. మొత్తం పోలింగ్ 84.28 శాతానికి చేరుకున్నట్టు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. మొదటి దశకు నమోదు చేసిన 53.57 లక్షల మంది ఓటర్లలో 45.15 లక్షల మంది తమ ఓటు హక్కు వినియోగించారు. మహిళల్లో 84.40 శాతం, పురుషుల్లో 84.16 శాతం, ఇతర వర్గాల్లో 41.27 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లాల వారీగా చూస్తే యాదాద్రి భువనగిరి జిల్లా 92.88 శాతం ఓటింగ్‌తో అగ్రస్థానంలో నిలవగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 71.79 శాతంతో చివరిలో నిలిచింది. మధ్యాహ్నం ఒకటికి పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. లెక్కింపు పూర్తయ్యాక గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆ తర్వాత ఉపసర్పంచ్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. కొన్ని చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు తప్ప మొత్తం పోలింగ్ నిరాటంకంగా సాగిందని ఎస్ఈసీకి


(మిగతా 2వ పేజీలో)




# తెలంగాణ 'విజన్'కు అగ్రనేతల ప్రశంసలు

### తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌పై ఖర్గే, ప్రియాంక గాంధీ హర్షం

### భారీ పెట్టుబడుల ఒప్పందాలుసీఎం రేవంత్ రెడ్డిపై ప్రశంసల వర్షం

### ఏఐసీసీ అగ్రనేతలతో సీఎం సమావేశం.. రాష్ట్ర అభివృద్ధి చర్యలకు మద్దతు

న్యూఢిల్లీ, డిసెంబరు 12 : రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశను స్పష్టంగా ప్రతిబింబించే 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్'కు కాంగ్రెస్ అధిష్టానం ఘనమైన ప్రశంసలు తెలిపింది. తెలంగాణను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లే ఈ పథకాన్ని అద్భుతంగా రూపొందించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలు అభినందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, గురువారం ఖర్గే, ప్రియాంక గాంధీలను వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాదులో విజయవంతంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు' వివరాలను సీఎం అగ్రనేతలకు వివరించారు. రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు రాబట్టిన ఒప్పందాలు, విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచిన అభివృద్ధి లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై ముచ్చటించారు. సదస్సు నిర్వహణ తీరును, పెట్టుబడుల ఆకర్షణలో ప్రభుత్వం తీసుకున్న చొరవను ఏఐసీసీ నేతలు


(మిగతా 2వ పేజీలో)











# సంస్థాన్ లో కాంగ్రెస్ నాయకుల వినూత్న ప్రచారం.. ఓటర్లను ఆకట్టుకుంటూ అందరి దృష్టిని ఆకర్షించారు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ నాయకులు వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఐరన్ షాప్ కు వెళ్లి ఇస్త్రీ చేసి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ నల్ల దగ్గర అంట్లు తోముతున్న మహిళా దగ్గరికి వెళ్లి తాను గిన్నెలను కడిగి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు అలాగే యువజన నాయకులు ఉప్పల నాగరాజు సెలూన్ షాప్ లో సెలూన్ చేస్తూ వినూత్న ప్రచారాన్ని నిర్వహించారు



# డిజిటల్ సేఫ్టీలో దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, డిసెంబరు 11 : తెలంగాణను డిజిటల్ సేఫ్టీ రంగంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిల పాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్‌లో ఈ లక్ష్యానికి అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రవేశ ెపెట్టినట్లు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని హెచ్ ఐసీసీలో నిర్వహించిన సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) కాంక్లేవ్-2025ను శ్రీధర్‌బాబు ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, సైబర్ నేం ́గాళ్లు ప్రతిరోజూ కొత్త కొత్త మార్గాల్లో మోసాలకు పాల్ప డుతున్నారని, ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 265 మిలి యన్లకు పైగా సైబర్ దాడులు నమోదైనట్లు వెల్లడించారు. తెలంగాణలో కీలక రంగాలకు చెందిన సంస్థలపై గత ఏడాదిలోనే 17,000కు పైగా ర్యాన్సమ్‌వేర్ దాడులు జరిగినట్లు ఒక ప్రముఖ సెక్యూరిటీ సంస్థ అధ్యయనాన్ని ఉదహరించారు. ఒక్క సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనే ఏడాదిలో రూ.800 కోట్లకుపైగా నిధులు సైబర్ నేరగాళ్లకు కోల్పోయిన ఘటనలు నమోదైనట్లు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో సంప్రదాయ పోలీసింగ్ సరిపోదని, స్మార్ట్ పోలీసింగ్ అవసరం తప్పనిసరి అవుతుందని మంత్రి పేర్కొన్నారు. పౌరుల భాగస్వామ్యంతోనే సైబర్ మోసాలను అరికట్టగలమని, మోసం జరిగిన తర్వాత కాకుండా ముందే స్పందించే శక్తివంతమైన వ్యవస్థ అవసరమని అన్నారు. కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ఆధారంగా ఇంటిగ్రేటెడ్ డేటా సిస్టమ్‌లు,



రియల్ టైం మానిటరింగ్, ఓపెన్ ఇన్ఫర్మేషన్ మో డల్స్ వంటి ఆధునాతన వ్యవస్థల ద్వారా పౌరుల డిజిటల్ సేఫ్టీని బలోపేతం చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సైబర్ అవగాహన కల్పిస్తూ వారిని "సైబర్ వారియర్స్"గా తీర్చిదిద్దు తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హైదరాబాదు యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్, ఏడీజీపీ చారుస్నిహా, సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, ఎస్‌సీఎస్‌సీ సెక్రటరీ జనరల్ రమేశ్ ఖాజా పాల్గొన్నారు.

## ఇండిగో చేదు అనుభవాలకుగాను ప్రయాణికులకు 10 వేల పరిహార వోచర్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: ఈ నెల 3, 4, 5 తేదీల్లో ఇండిగో విమానాలు పెద్ద సంఖ్యలో రద్దు కావడంతో తీవ్ర సమస్యలు ఎదుర్కొన్న ప్రయాణికుల కోసం సంస్థ ప్రత్యేక పరిహార ప్యాకేజీని ప్రకటించింది. విమానాలు అప్రత్యక్షంగా నిలిచిపోవడంతో చాలా మంది ప్రయాణికులు విమానాశ్రయాల్లో గంటలతరబడి చిక్కుకుపోయారు. కొందరు అత్యవసర ప్రయాణాలు కూడా జరుపుకోలేక తీవ్ర ఇబ్బందులు పడిన నేపథ్యంలో, వారికి రూ.10 వేలు విలువ చేసే వోచర్లు అందించనున్నట్లు ఇండిగో ప్రకటించింది. ఇది ప్రయాణానికి 24 గంటల్లోపు విమానం రద్దైనపుడు లభించే సాధారణ పరిహారానికి అదనమని స్పష్టం చేసింది. ఈ వోచర్లను పూర్తిగా ఏడాది లోపు ఎప్పుడైనా టికెట్ బుకింగ్‌కు ఉపయోగించుకోవచ్చని సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా తమ సేవలను దాదాపు పునరుద్ధరించామని, మొత్తం 138 గమ్యస్థానాలకు 1,900 పైగా సర్వీసులు అందిస్తున్నామని ఇండిగో పేర్కొంది. ముందస్తుగా తెలియజేయకుండానే సర్వీసులను రద్దు చేయడం లేదని, వాతావరణం లేదా సాంకేతిక సమస్యలు మాత్రమే కొన్నిసార్లు తాత్కాలిక రద్దులకు కారణమవుతున్నాయని తెలిపింది. అయితే 'తీవ్రంగా ఇబ్బందిపడ్డ ప్రయాణికులు' అనే వర్గాన్ని ఎలా గుర్తించి వోచర్లు ఇస్తారు అనే విషయాన్ని మాత్రం ఇండిగో స్పష్టత చేయలేదు. డిసెంబర్ 2 నుండి మొదలైన ఇండిగో సంక్షోభం తదుపరి మూడు రోజులలో మరింత పెరిగిన విషయం తెలిసిందే. వేలల్లో విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితి గురువారంకీ పూర్తిగా సద్దుమణగలేదు. ఆ రోజే 150కిపైగా సర్వీసులు రద్దయ్యాయి. అందులో బెంగళూరులో ఒక్కటే 60 విమానాలు నిలిచిపోవడం ప్రత్యేకంగా గమనించదగ్గ విషయం. ఇందుకితోడు, డీజీసీఏ ఆదేశాల మేరకు ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ సహా




పలువురు ఉన్నతాధికారులు గురువారం నియంత్రణ సంస్థ ఎదుట హాజరయ్యారు. పది రోజులుగా జరుగుతున్న సర్వీసుల రద్దు, పైలట్ల సంఖ్య, సిబ్బందిని నిర్వహణ, విమానాల కార్యకలాపాలపై సమగ్ర నివేదికను డీజీసీఏకు అందజేశారు. అధికారులు కీలక వివరాలు అడిగి తెలుసుకుని, పాటించాల్సిన సూచనలు జారీ చేశారు. అదే రోజు డీజీసీఏ ప్రత్యేక కమిటీ గుర్‌గావ్‌లోని ఇండిగో ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, సర్వీసుల నిర్వహణ, పైలట్ల హాజరు, రీఫండ్‌ల ప్రాసెస్, ప్రయాణికులకు లగేజీ తిరిగి అందజేయడం వంటి అంశాలను పరిశీలించింది. ఇక శుక్రవారం కూడా ఇండిగో అధికారులు మరోసారి డీజీసీఏ కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంది.

# కేంద్ర విత్తన బిల్లుకు బీఆర్ఎస్ వ్యతిరేకం: కేటీఆర్



ఇచ్చేలా బిల్లు ఉందన్న ఆరోపణలు కూడా కేటీఆర్ చేశారు. నకిలీ విత్తనాలను ఉత్పత్తి చేసిన కంపెనీలను కాకుండా కేవలం అమ్మకందారులను మాత్రమే బాధ్యులను చేయడమే బిల్లులోని మరో లోపమని ఆయన పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ విత్తన బిల్లును బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. త్వరలో బీఆర్ఎస్ తరఫున రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు, ఇతర రాజకీయ పార్టీల అభిప్రాయాలను సేకరించి కేంద్రానికి సూచనలు అందజేస్తామని కేటీఆర్ ప్రకటించారు.

## హైకోర్టులో 12 జడ్జి పోస్టులు ఖాళీ
## తెలంగాణ నుంచి ఏ ప్రతిపాదనలు రాలేదన్న కేంద్రం

హైదరాబాద్, డిసెంబరు 11 :తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల ఖాళీల భర్తీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం కీలక స్పష్టత ఇచ్చింది. హైకోర్టుకు మంజూరైన జడ్జి పోస్టులు 42 కాగా, ప్రస్తుతం 12 ఖాళీలు ఉన్న మాట వాస్తవమేనని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ పార్లమెంట్ వేదికగా అంగీకరించారు. అయితే, ఈ ఖాళీల భర్తీకి సంబంధించి తెలంగాణ హైకోర్టు కొలీజియం నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపాదనలు పెండింగ్‌లో లేవని స్పష్టం చేశారు. రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2025 డిసెంబర్ 5 నాటికి తెలంగాణ హైకోర్టు నుంచి జడ్జీల నియామకానికి సంబంధించి ఏ ఒక్క ప్రతిపాదన కూడా కేంద్రం వద్ద పెండింగ్‌లో లేదన్నారు. నిబంధనల ప్రకారం ఖాళీ ఏర్పడటానికి 6 నెలల ముందే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది. కానీ, ఈ గడువు చాలా అరుదుగా మాత్రమే అమలవుతోందని మంత్రి తెలిపారు.

## తెలంగాణ 'విజన్'కు అగ్రనేతల ప్రశంసలు

ప్రశంసించారు. తెలంగాణ పురోగతికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దిశానిర్దేశకంగా ఉన్నాయని అభినందించారు. ఈ భేటీలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు సురేశ్ షెట్కార్, మందాడి అనిల్ కుమార్, పోరిక బలరాం నాయక్, డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్‌రెడ్డి, గడ్డం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, మాజీ రాష్ట్రపతి, భారతరత్న ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన నివాసంలో ఘన నివాళులర్పించారు. ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దార్శనికుడిగా ప్రణబ్దాను కొనియాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ, అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ విధుల్లో మరణించిన ప్రైవేట్ డాక్టర్లకు కూడా
# ఆ బీమా వర్తిస్తుంది: సుప్రీం

కోవిడ్-19 మహమ్మారి సమయంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ప్రైవేట్ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది కుటుంబాలకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.50 లక్షల బీమా పథకం నుంచి వారిని మినహాయించలేరని సర్వోన్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. లాక్‌డౌన్ సమయంలోనూ తన క్లినిక్‌ను తెరిచి సేవలు అందిస్తూ జూన్ 2020లో కోవిడ్ కారణంగా మరణించిన ప్రైవేట్ వైద్యుడు డాక్టర్ బీఎస్ సుర్గాడే భార్య దాఖలు చేసిన అప్పీల్‌పై జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. డాక్టర్ సుర్గాడే సేవలను ప్రభుత్వం అధికారికంగా 'రిక్విజిషన్' (విధుల్లోకి తీసుకోవడం) చేయలేదన్న కారణంతో, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన ప్యాకేజీ (పీఎంజీకేవై) కింద ప్రయోజనాలు కల్పించాలన్న ఆమె అభ్యర్థనను గతంలో బాంబే హైకోర్టు తోసిపుచ్చింది. ఈ తీర్పును సుప్రీంకోర్టు తప్పుబట్టింది. అధికారిక నియామక పత్రాలు లేవనే అతి సాంకేతిక కారణాలతో వైద్యుల కుటుంబాలకు బీమా ప్రయోజనాలను నిరాకరించడం సరికాదని స్పష్టం చేసింది. "మహమ్మారి విజృంభించిన అసాధారణ పరిస్థితులను అర్థం చేసుకోవాలి తప్ప, వ్యక్తిగత నియామక ఉత్తర్వులను అడగడం సబబు కాదు" అని ధర్మాసనం అభిప్రాయపడింది. ముందు వరుసలో నిలబడి పోరాడిన వైద్యులు, ఆరోగ్య సిబ్బందికి దేశం అండగా ఉందని భరోసా ఇచ్చేందుకే ఈ బీమా పథకాన్ని ఉద్దేశించారని కోర్టు పేర్కొంది. అయితే, బీమా వర్తింపు అనేది కేసును బట్టి ఉంటుందని స్పష్టం చేసింది. మరణించిన వ్యక్తి కోవిడ్ సంబంధిత విధుల్లోనే ప్రాణాలు కోల్పోయాడని విశ్వసనీయమైన ఆధారాలతో నిరూపించుకోవాల్సిన బాధ్యత క్లెయిమ్ చేసేవారిపైనే ఉంటుందని తెలిపింది. ఈ విపత్కర సమయంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందించిన సేవలను ప్రశంసిస్తూ, వారిని 'అచంచలమైన వీరులు'గా అభివర్ణించింది.

## అక్రమ వలసలపై ఉక్కుపాదం.. దేశ భద్రతే ముఖ్యమన్న ట్రంప్ ప్రభుత్వం

**బైడెన్ హయాంలో వేలాది మంది ఉగ్రవాదులు దేశంలోకి చొరబడ్డారని ఆరోపణ**

**సరిహద్దుల్లో అక్రమ చొరబాట్లు భారీగా తగ్గాయన్న హోంల్యాండ్ సెక్యూరిటీ**

**అమాయకులను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారన్న డెమోక్రాట్లు**

**అమెరికన్ పౌరులను ఎవరినీ దేశం నుంచి పంపలేదని స్పష్టం చేసిన ప్రభుత్వం**

అక్రమ వలసలను నియంత్రించేందుకు తాము తీసుకుంటున్న కఠిన చర్యలను ట్రంప్ ప్రభుత్వం గట్టిగా సమర్థించుకుంది. సరిహద్దుల్లో భద్రతా లోపాల వల్ల దేశానికి తీవ్ర ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని, చట్టబద్ధమైన, చట్టవిరుద్ధమైన వలసల మధ్య స్పష్టమైన తేడా ఉందని తేల్చిచెప్పింది. హౌస్ హోంల్యాండ్ సెక్యూరిటీ కమిటీ సమావేశంలో హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ మాట్లాడుతూ.. అక్రమ వలసలకు ముగింపు పలుకుతున్నామని, నేర చరిత్ర ఉన్నవారిని గుర్తించి, అరెస్టు చేసి, దేశం నుంచి బహిష్కరిస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వ చర్యల ఫలితంగా సరిహద్దుల్లో అక్రమ చొరబాట్లు గత దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయని, గత ఏడాదితో పోలిస్తే దాదాపు 80% తగ్గాయని తెలిపారు. ఇదే సమావేశంలో నేషనల్ కౌంటర్ టెర్రరిజం సెంటర్ డైరెక్టర్ జోసెఫ్ కెంట్ మాట్లాడుతూ.. బైడెన్ ప్రభుత్వ హయాంలోని 'ఓపెన్ బార్డర్స్' విధానం వల్ల దేశ భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడిందన్నారు. గత నాలుగేళ్లలో సరైన వెట్టింగ్ లేకుండా సుమారు 18,000 మంది ఉగ్రవాదులు, ఉగ్రవాద సంబంధాలున్న అనుమానితులు దేశంలోకి ప్రవేశించారని ఆరోపణలు చేశారు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి బలగాల ఉపసంహరణ సమయంలో తీసుకొచ్చిన వారిలో సరైన తనిఖీలు చేయలేదని, ఇటీవలే వాషింగ్టన్‌లో దాడికి పాల్పడిన వ్యక్తి కూడా అలాంటి వారిలో ఒకడేనని ఆయన గుర్తుచేశారు. బైడెన్ హయాంలో దాదాపు 1.5 కోట్ల నుంచి 2 కోట్ల మంది వరకు ఎలాంటి తనిఖీలు లేకుండా దేశంలోకి వచ్చారని నోయెమ్ ఆందోళన వ్యక్తం చేశారు.



### దాచారం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి కర్నె జ్యోతి..

**మద్దతు తెలుపుతున్న గ్రామ ప్రజలు.**

**గెలుపు ఆనందోత్సవాన్ని మీ అందరితో సమానంగా పంచుకుంటాను ఇది నా మాట..**

వార్త మిర్రర్ మోత్కూర్ డిసెంబర్ 10 మోత్కూరు మండలం దాచారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కర్నె జ్యోతి ఇంటింటి ప్రచారం లో వేగాన్ని పెంచారు. ప్రచారంలో తన గెలుపు విషయాన్ని ఓటరు మనసులో విని ఎంతో సంతోషిస్తూ మీ తరఫున గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలియజేశారు. ఇంతటి ప్రేమాభిమానాలు నాపై ఉన్నందున సంతోషిస్తున్నాను అని మరి నాపై ఇంత ఆదరణ అందిస్తున్న మిమ్మల్ని మరచిపోను అందరికీ న్యాయం చేకూర్చేలా పనిచేస్తాననీ తెలియజేస్తున్నాను అని తెలిపారు .ఈ ప్రచారంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మియాపూర్ శ్రీ కాళిమాత ఆలయ పూజారి సందీప్అరాచకం పై ఆలయకమిటీకి పిర్యాదు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : గర్భవతి అయిన దళిత మహిళ పై ఆమె భర్త పై మిత్రుడు శ్రవణ్ కుమార్ తో కలసి దాడి చేసారంటు పిర్యాదు ఆలస్యంగా మహిళా ఆలయకమిటి దృష్టి తేవడంతో స్థానిక మియాపూర్ పోలీస్ స్టేషన్ లో సందీప్, శ్రవణ్ కుమార్ పై పిర్యాదు చేసి న్యాయం చేస్తా మంటూ ఆలయ కమిటీ హామీ .. మియాపూర్ బస్ డిపో వద్ద గల శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయం పరిసరాలలో వి. లక్ష్మి (బుడగ జంగం) ఆలయానికి వచ్చిన భక్తుల వద్ద బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తుంది, నాలుగు ఐదు నెలల క్రితం శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయ లోని పూజారి బి. సందీప్ పూజారి లక్ష్మి గర్భవతిగా ఉన్నదని కూడా చూడకుండా కాలితో తన్నడం, దుర్భాసల తో తిట్టి కర్రతో కొట్టడంతో కొన్ని రోజుల తరువాత ఆడ బిడ్డ పుట్టి చనిపోవడం జరిగిందని మా దృష్టికి తేవడం జరిగింది, హాస్పటల్ లో వైద్యం అందించిన వైద్యురాలు లోపల బిడ్డ కు బలంగా దెబ్బ తగలడం తోనే బిడ్డ చనిపోవడానికి కారణం అని చెప్పడం జరిగిందని మాకు తెలియజేయడం జేసింది, మూడు నెలల తరువాత తేది 06-12-2025 రోజు శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయంలో బి. సందీప్ పూజారి పూజా చేయడానికి రావడంతో వెంటనే మియాపూర్ పోలీస్ లకు ఫోన్ చేయగా పెట్రోలింగ్ వాళ్ళు వచ్చి బి. సందీప్ తో మాట్లాడి వెళ్లి పోయారు గాని సందీప్ పై అతని మిత్రుడు జి.శ్రవణ్ కుమార్ పై చెర్యలు తీసుకోలేదు అని మాకు తెలియజేయడం జరిగింది. ఆలయకమిటీ నుండి మియాపూర్ పోలీస్ లకు పిర్యాదు చేయడమే కాకుండా, శ్రీ కాళిమాత ఆలయం నుండి కూడా సందీప్ పూజారిని , ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యుడు జి. శ్రవణ్ కుమార్ ను వారి బాధ్యతల నుండి తొలగించడం జరుగుతుంది అని బాధిత మహిళా కు ఆలయకమిటీ సభ్యులుగా హామీ ఇవ్వడం జరిగింది,



### తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణపై సీఎంకు ఖర్గే, ప్రియాంక అభినందనలు

**పాల్గొన్న ఎంపి రఘువీర్**

మిర్యాలగూడ , డిసెంబర్:- (వార్త మిర్రర్) తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డిని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభినందనలు తెలిపారు. తెలంగాణ భవిష్యత్ ముఖచిత్రాన్ని డాక్యుమెంట్ ఆవిష్కరించిందని వారు పేర్కొన్నారు. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను వారి నివాసాల్లో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైన తీరు, తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణపై వారి మధ్య చర్చ కొనసాగింది. సమ్మిట్‌లో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రాబట్టేందుకు ఒప్పందాలు చేసుకోవడంపై అగ్రనేతలు సీఎంను ప్రశంసించారు. సీఎం వెంట మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు సురేశ్ షెట్కార్, మందాడి అనిల్ కుమార్, పోరిక బలరాంనాయక్, డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ ఉన్నారు.

# ఓటు ప్రతి ఒక్కరి బాధ్యత

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



కల్వకుర్తి డిసెంబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా, వెల్దండ మండలం నారాయణపూర్ తండాలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఎన్నికల్లో గెలుపోటములు సహజమని ఎన్నికల సమయంలోనే రాజకీయాలని ఎన్నికల తర్వాత అందరూ కలిసికట్టుగా ఉంటూ స్నేహపూర్వక వాతావరణంలో తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు కూడా గ్రామ అభివృద్ధి కోసం సరైన నాయకుడిని ఎన్నుకోవాలి అని సూచించారు.

# గ్రామాల అభివృద్ధికై యువతను గెలిపించాలి

**ఆలగడపను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తాం**

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

**మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతా**

**సర్పంచ్ అభ్యర్థి బిందు**





మిర్యాలగూడ డిసెంబర్ 11:-( వార్త మిర్రర్) సమాజ మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చే యువతను ప్రజలు ప్రోత్సహించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం రాత్రి మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామంలో సిపిఎం బలపర్చిన అభ్యర్థి ఆలేటి బిందు గెలుపు కోరుతూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. డప్పులతో ర్యాలీ నిర్వహించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో మాట్లాడుతూ చదువుకున్న యువత రాజకీయాల్లో వచ్చినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలను వదిలి ప్రజా సేవ కోసం వచ్చే యువతకు ప్రజలు ప్రోత్సహించాలన్నారు. చదువుకున్న ఆలేటి బిందు గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ బరిలో నిలిచిందని ఆమెకు గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎర్రజెండా పక్షాన ఆలగడప గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. సర్పంచ్ అభ్యర్థి ఆలేటి బిందు మాట్లాడుతూ నాలాంటి చదువుకున్న యువతకు గ్రామస్తుల అండగా నిలవాలన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామంలో నెలకొన్న రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు ఇతర ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి మూడు నెలలకో సారి గ్రామసభ నిర్వహించి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామన్నారు. ఆలగడప గ్రామాన్ని ఆదర్శంగా దిద్దుతానన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి పట్టేటి వెంకటయ్య, నాయకులు పట్టే%శీ% రామచంద్రయ్య, గూడ నాగేందర్, మసపోయిన పాపయ్య, గండెల శ్రీనివాస్, నారాయణ సైదులు, సైదాచారి పాల్గొన్నారు

# ప్రాణం ఉన్నంతవరకు గ్రామ అభివృద్ధికై సేవ చేస్తా

**ఉప్పల లింగస్వామి విజయలక్ష్మి**



సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 11( వార్త మిర్రర్):గత పది సంవత్సరాల నుండిబిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి గ్రామ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల లింగస్వామి విజయలక్ష్మి మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సందర్భంగా మాట్లాడుతూ నా యొక్క సొంత నిధులతో గ్రామానికి కావలసిన ప్రజల అవకాశాల కోసం అంబులెన్స్ ను వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు కంటి పరీక్షలు అద్దాలను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తోటి సేవ చేసుకునే భాగ్యం గ్రామ ప్రజలు కల్పించాలని కోరారు గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి గ్రామంలో ఉన్న భూములను తాకట్టు పెట్టి కబ్జాలు చేసి తన రాజకీయ స్వప్రయోజనాల కోసం నాయకులకు కట్టు బెట్టిందని తెలియజేశారు భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికై ఎంతటి త్యాగానికైనా సిద్ధమైతానని తెలియజేశారు బి ఆర్ ఎస్ నాయకులకు కనీసం జనంలో స్పందన కరువైందని తెలియజేశారు నాపై అసత్య ప్రచారాలు చేస్తూ గ్రామస్తున్నే గెలిపించాలని దుష్ప్రచారంతో ముందుకు పోతున్నారని ఎద్దేవా చేశారు కానీ గ్రామ ప్రజలు అధికారంలో ఉన్న లేకపోయినా నేను సేవలు చేసింది గుర్తించి బ్రహ్మరథం పడుతున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమా ప్రేమ చందర్ రెడ్డి బంధువుల బాలకృష్ణ మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ సింగిల్ విండో చైర్మన్ జెక్కిడి జంగారెడ్డి సిపిఐ నాయకులు పల్లె మల్లారెడ్డి మొగుదాల శంకరయ్య పందుల యాదగిరి గౌడ్ గోసుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయడం వల్లనే అభివృద్ది సాధ్యం

**జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్ కుమార్**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 11

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయడం వల్లనే అభివృద్ధి సాధ్యం ఎంపీ కి ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్. జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎన్ హెచ్ 563 అంబారీ పెట్- అంతర్గం గ్రామాల వద్ద ఫ్లై ఓవర్ అండ్ అండర్ పాస్ ఏర్పాటు, ఎన్ హెచ్ 63 రోడ్డు లో అనంతారం వద్ద హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం, ఎన్ హెచ్ 61 రోడ్డులో చల్ గల్ సింగరావుపేట, ఇటిక్యాల గ్రామాల వద్ద హై లెవెల్ బ్రిడ్జ్ ల నిర్మాణము కోరుతూ, మరియు బోర్నపల్లి జగన్నాద్ పూర్ హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని గతములో తేదీబీ 11-11-2025 రోజున దిశా మీటింగ్ కి విచ్చేసిన ఎంపీ శ్రీ అరవింద్ గారికి వినతిపత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు సమర్పించినారు. బోర్నపల్లి జగన్నాద్ పూర్ హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కూడా కేంద్ర ప్రభుత్వానికి ఆర్టికల్ 275 క్రింద ప్రతిపాదనలు పంపినట్లు తెలిపినారు. దీనిపై శ్రీ ఎంపీ అరవింద్, తాను కేంద్ర రోడ్డు భవనాలు శాఖ మంత్రి నితిన్ గడ్కరీగారిని కలిసి హైవేలపై ప్రతిపాదనలకు నిధులు మంజూరు చేయాలని, అలాగే, శ్రీ దుర్గాదాస్ కేంద్ర గిరిజన శాఖ మంత్రి గారిని కలిసి బోర్నపల్లి జగన్నాద్ పూర్ హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కొరినట్టు తెలిపినారు. దీనికి శ్రీ అరవింద్ యం. పి.కి జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయడం వల్లనే ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయటం సాధ్యం అవుతుంది అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.


# సర్వేల్ గ్రామపంచాయతీ బిజెపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి

**చిలక రాజు చందన రాజును ఆశీర్వదించి గెలిపించండి**



సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 11( వార్త మిర్రర్)యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామ పంచాయతీ పరిధిలో బిజెపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చిలకరాజు చందన రాజు ఈరోజు ఉదయం స్థానిక రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తమ యొక్క గెలుపును ఆకాంక్షిస్తూ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని తిరుగుతూ వారి యొక్క సమస్యల పైన స్పందించి పరిష్కరించే ప్రయత్నం కొనసాగిస్తానని తెలియజేశారు సర్పంచిగా ఎన్నికైన మొట్టమొదటి రోజు నుండి గ్రామంలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను విద్యార్థులకు యువకులకు మహిళలకు కావలసిన అన్ని విధాల సమస్యలను పరిష్కరిస్తాను అంతేకాకుండా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు ఎన్ని రాజకీయ శక్తులు ఎదురొచ్చిన మా మా గెలుపే తథ్యం మా విజయం సర్వేల గ్రామానికి మొదటి ఆదర్శంగా నిలిచిపోతాయని తెలియజేశారు రానున్న రోజులలో విద్యా ఉపాధికి వైద్యం ప్రత్యేక గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి కావలసిన సమగ్రని రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముందుకు తీసుకెళ్తాను గ్రామ ప్రజలు యువకులు మేధావులు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది రాష్ట్రంలో నియోజకవర్గంలో మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధికార స్థాయిలో పనిచేస్తుంది కానీ అధికార పార్టీ నిధులు రావాలంటే మన గ్రామ అభివృద్ధి కావాలంటే మన గ్రామ సర్పంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపించుకోవాలి. ఆ విధంగానే మన గ్రామం అభివృద్ధి చెందుతుంది లేదంటే మళ్లీ పది సంవత్సరాలు వెనుకబాటుతనానికి గురై అభివృద్ధికి నోసుకోలేకపోతుందని తెలియజేశారు దయచేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కోరుతూ మీ చిలక రాజు చందన రాజు ప్రజలను వేడుకుంటున్నాం. కార్యక్రమంలో బిజెపి పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హీరో బాలకృష్ణ కొరకు పంచ లోహాలతో త్రిశూలం తయారు చేసిన ఇల్లందుల నాగేందర్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 11

సూక్ష్మ కళాకారుడైన ఇల్లందుల నాగేందర్ గోల్డ్ స్మిత్ హీరో నందమూరి బాలకృష్ణ కు వీరాభిమానుడు. తాను స్వయంగా పంచ లోహాలతో తయారు చేసిన త్రిశూలం తన అభిమాన నటుడు అఖండ సినిమా రేపు విడుదల అవుతున్న సందర్భంగా ఈ త్రిశూలం కు గురు వారం రోజున శ్రీ చెన్నకేశవ నాథ ఆలయం లో అభిషేకం చేసి పూజలు చేయడం జరిగింది. నాగేందర్ తాను స్వయంగా నందమూరి బాలకృష్ణ కి ఈ త్రిశూలాన్ని బహుకరించనున్నాడు... ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్, మాజీ మునిసిపల్ కోఆప్షన్ మెంబర్ పిప్పోజి మహేందర్ బాబు, బూర్ల గంగన్న, బత్తిని నిరంజన్, ఆలయ అర్చకులు సతీష్ శర్మ, ఇల్లెందుల నాగేందర్ పాల్గొన్నారు..



# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం సరికాదు

### ఓబీసీ చైర్మన్ గానం అంజయ్య



సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 11( వార్త మిర్రర్ ):గత 40 సంవత్సరాల నుండి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి పార్టీ అధిష్టానాల మేరకు నడుచుకుంటూ గ్రామస్థాయి నుండి అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ కాంగ్రెస్ పార్టీ పోటీ చేసిన స్థానాలలో పార్టీ ఇచ్చిన పిలుపుల మేరకు కష్టపడి నిస్వార్థంతో పనిచేసిన మేము నేడు కొన్ని రాజకీయ వ్యక్తిగత శక్తులు ఇతర ఇతర పార్టీల నుండి చేరి నేడు నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీని నట్టేట ముంచడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు గతంలో మంచి కంటి జనార్దన్ ఆదేశాల మేరకు పనిచేస్తూ అక్రమ కేసులు ఎన్నైనా పార్టీ కోసమే శ్రమించి పని చేశామని తెలిపారు నేడు యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థ ఎన్నికల్లో సందర్భంగా గుదే మల్లేష్ కు పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించిన కొంతమంది వ్యక్తులు కక్షపూరిత తోటి ఎలాగైనా గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థిగా ఓడించాలని చిత్రీకరించి పార్టీ ప్రతిష్టను పార్టీ మొనగాడను దెబ్బతీయాలని బిజెపి బీఆర్ఎస్ పార్టీలో నుంచి చేరిన వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ ఓడించాలని చూస్తున్నారు దీనిని మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టిలో ఉంచుకొని సరైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుర్తించి అవకాశం కల్పించాలి నేడు స్వార్థ ప్రయోజనాల కోసం వచ్చిన వారు ఏనాటికైనా కాంగ్రెస్ పార్టీని వీడేది కచ్చితంగా ఉంటానని తెలిపారు అనంతరం సర్పంచ్ అభ్యర్థి గుదే మల్లేష్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన కొత్తగూడెం గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ అందరి సపోర్టు తో ముందుకు వచ్చిన నేను కొంతమంది వ్యక్తులు కావాలని దుష్ప్రచారం చేసి పార్టీ నుంచి సస్పెండ్ చేయడం మంచిది కాదని గుర్తు చేశారు రాజగోపాల్ రెడ్డి మాకు మంచి నాయకుడు ఆయన నాయకత్వంలో మా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచనతో ఉన్నప్పటికీ కొంతమంది వ్యక్తులు విచ్చలనం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచి విజయం సాధిస్తామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ నుంచి మా నలుగురిని గణం అంజయ్య గుదే మల్లేష్ రాచకొండ శ్రీనివాస్ బర్ల నరసింహ సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు ప్రకటించడం సరికాదని నారాయణపూర్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి కొత్తగూడ గ్రామానికి అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు

# టిఏ, డిఏ చెల్లింపులో అసంబద్ధ జీఓను ఉపసంహరించాలి

### లిబంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్



మిర్యాలగూడ , డిసెంబర్ 11:- (వార్త మిర్రర్) తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న 2వ సాధారణ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు చెల్లించే టీఏ డిఏ రెమ్యునరేషన్ చెల్లించే విషయంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తీసుకవచ్చిన జీఓ అసంబద్ధంగా వున్నదని అట్టి జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ ఎంపిడిఓ కార్యాలయం వద్ద స్టేజ్ టూ లతో కలిసి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించే టిఏ, డిఎ రెమ్యునరేషన్ విషయంలో గత 7 సంవత్సరాల కిందట అమలు పరచిన విధానాన్ని అమలు పర్చకపోగా స్టేజ్- 1స్టేజ్, స్టేజ్-2 గా పని చేస్తున్న గెజిటడ్ ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులకు రోజు 200 రూపాయలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 8రోజుల ఎన్నికల నిర్వహణ, 3రోజుల ట్రైనింగ్ కు కలిపి 2,200నుండి 3,000 చెల్లిస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమన్నారు. నిబంధనల ప్రకారం వారి వేతనాల ఆధారంగా 1000 రూపాయలతో పాటు డీఏ,టీఏ కలిసి రోజు 1500 ఇవ్వాల్సి వున్నదని చెప్పారు. ఏక మొత్తం పేరుతో రోజు 200 నుండి 300 రూపాయలు ఇస్తామనడం సరికాదన్నారు. ఎన్నికల కమిషన్ గతంలో ఇచ్చిన నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులకు వారి వేతన బేసిక్ ఆధారంగా టిఏ, డిఏ చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస అవగాహన లేకుండా పంచాయతీ రాజ్ అధికార్లు జీఓ తీసుకువచ్చారని పిఓలకంటే స్టేజి1, స్టేజ్2 అధికారులకు తక్కువ ఇవ్వడం అవగాహన రాహిత్యమన్నారు. టిఏ, డిఏల చెల్లింపుల విషయంలో పంచాయతి అధికారులు తీసుకొచ్చిన జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం వారు సర్వీస్, హోదా ఆధారంగా టిఏ, డిఏ చెల్లించకపోతే ఉపాధ్యాయులు ఆందోళన చేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టేజ్ టూ అధికారులు సైదిరెడ్డి, గంగాధర్, బాబు, కర్ణాకర్ రెడ్డి, సైదా నాయక్, బాబ్లనాయక్, స్వామి, శ్రీను, విరవెల్లి శ్రీనివాస్, శీనయ్య, సైదులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటి ప్రకృతిని కాపాడాలి..

### ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 11

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్ ఐఐటి జోన్లో విద్యార్థుల జన్మదినం సందర్భంగా మొక్కల పంపిణీ చేసిన ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల విద్యార్థులకు తమ జన్మదినం సందర్భంగా ప్రతి విద్యార్థికి ఒక మొక్క చొప్పున పంపిణీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండే మొక్కలు నాటి పెంచడం వలన ఉపయోగాలు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కలు నాటి పది రోజు నీళ్లు పోసి పెంచడం వలన తన యొక్క బాధ్యత తెలుస్తుందని అలాగే చెట్లను పెంచడం వలన మనకు ప్రాణవాయువు ఆహారము నీడ గాలిని శుభ్రపరచి వాతావరణ చల్లబరుస్తాయని మానవ మనుగడకు చెట్లు అత్యంత అవసరం వారిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని విద్యార్థులకు వివరించారు.విద్యార్థులకు కూడా ఒక మొక్కలు నాటి ప్రతిరోజు నీళ్లు పోసి ఆ మొక్క చెట్టు అయ్యేంతవరకు పెంచడం వలన తన యొక్క బాధ్యత క్రమశిక్షణ అలాగే సమాజం పట్ల గౌరవం పెరుగుతుందని చెట్లు మనకు అవసరమైన ప్రాణవాయువును విడుదల చేస్తాయి. ఇవి లేకపోతే మన శ్వాసే ఆగిపోతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు ఉపాధ్యాయులు అనూష శ్రీవాణి రవీందర్ కిరణ్ రజని స్వరూపారాణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామ అభివృద్ధి చేస్తాను...

### బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గిర్కంటి నిరంజన్ గౌడ్




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 11

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అవకాశం ఇస్తే గ్రామ సేవకునిగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గిర్కంటి నిరంజన్ గౌడ్ అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో దండు మల్కాపురం గ్రామంలో ఉన్నటువంటి అండర్ డ్రైనేజీ సమస్యలు గానీ సిసి రోడ్లు గాని అన్ని పనులు పూర్తి చేయడం జరిగింది. మా గ్రామంలో ముఖ్యమైన సమస్య కోతుల సమస్య, బస్సుల సమస్య, ఉన్నది. బీ ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మల్కాపురం గ్రామానికి ఒకే ఒక బస్సు నడుస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి గ్రామ ప్రజలు తీసుకపోవడం జరిగింది. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేను గెలిచిన నెల రోజులకే బస్సు ఎపిస్తానని అన్నారు. 20 నెలలు అయిన ఇప్పటివరకు బస్సులు వెయ్యలేదు. గ్రామంలో బస్సులు లేక విద్యార్థులు, ప్రయాణికులు, ఉద్యోగస్తులు,చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామం నుండి హైవే వరకు నడుచుకుంటూ పోతున్నారు.హైవే పై అటు ఇటు దాటే పరిస్థితి ఉన్నది దాటడం వల్ల కూడా చాలా ప్రమాదాలు జరిగాయి కొంతమంది చనిపోవడం జరిగింది.బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గిర్కంటి నిరంజన్ గౌడ్ గెలవగానే గ్రామంలో బస్సులు నడిపించే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. కొన్ని గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి కావు అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి ఏకగ్రీవం అంటున్నారు.బీ ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్, కేటీఆర్ దండు మల్కాపురం గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇండస్ట్రియల్ పార్కులో మా గ్రామంలో చదువుకున్న విద్యార్థులు చాలామంది ఉన్నారు. వారందరికీ ఇండస్ట్రియల్ పార్కుల్లో ఉద్యోగాలు ఏర్పాటు చేస్తాను. గతంలో రెండు పర్యాయాలు వార్డ్ మెంబర్ గా సేవ చేశాను. ఇప్పుడు సర్పంచ్ గా ముందుకు రావడం జరిగింది. గ్రామ ప్రజలు దీవెనలతో అత్యధిక మెజార్టీతో గెలవడం జరుగుతుందని ఆశాభాగం వ్యక్తం చేశారు.

# మహిళలకు షాకిస్తున్న బంగారం ధరలు.. మళ్లీ లక్షా 30 వేలు దాటేసింది!

బంగారం, వెండికి ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరగడంతో సహా అనేక కారణాల వల్ల బులియన్ ధరలు పెరిగాయని మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. డాలర్ బలహీనపడటం కూడా ఒక ముఖ్యమైన అంశం. పెట్టుబడిదారులు ప్రపంచ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితిని ఎక్కువగా.. బంగారం, వెండి ధరలు ఏ మాత్రం తగ్గడం లేదు. స్వల్పంగా తగ్గుముఖం పట్టి మరుసటి రోజే అంతకు రెట్టింపుగా దూసుకెళ్తోంది. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. సామాన్యుడు గ్రాము బంగారం కొనాలంటేనే భయపడే రోజులు వచ్చేశాయి. తాజాగా తులం బంగారం ధర లక్షా 30 వేల రూపాయలు దాటేసింది. తాజాగా డిసెంబర్ 12న తులం బంగారం ధర రూ.1,30,760 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి ధర అదే రోజు కొనసాగుతోంది. కిలో వెండి ధర రూ.2,01,100 వద్ద ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 10 గంటల మధ్యన బంగారం ధరలను అప్‌డేట్ చేస్తారు. అప్పుడు మార్పు ఉండవచ్చని గమనించండి.




## చౌటుప్పల్ సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి...

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా

చౌటుప్పల్ మండలంలో చిన్న కొండూరు, మందోల్లగూడెం ,నేలపట్ల, పంతంగి ,గ్రామాల సర్పంచ్ అభ్యర్థులుగా సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి వర్గ సమావేశంలో ఎండి పాషా మాట్లాడుతూ అన్నారు.గతంలో సిపిఎం పార్టీ ఎంపీటీసీలుగా, సర్పంచ్లుగా,గెలిచిన గ్రామాలలో అభివృద్ధి పరంగా నిస్వార్థంగా, అవినీతి రహితంగా, అభివృద్ధిని చేసి ఉత్తమ గ్రామాలుగా చేసిన ఘనత సిపిఎం పార్టీ అభ్యర్థులకు మాత్రమే దక్కిందని అన్నారు. చౌటుప్పల్ మండలంలో సిపిఎం పార్టీ పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి దోహదపడాలని కోరారు.సర్పంచ్ ఎలక్షన్ లో డబ్బుకు మద్యానికి ఓటర్లు లొంగకుండా నీతి నిజాయితీ గల స్థానికంగా ఉంటూ స్థానిక సమస్యల మీద పోరాడి సాధించే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్,బండారు నరసింహ, దండా అరుణ్ కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీను, బొడ్డు అంజిరెడ్డి, తూర్పునూరు మల్లేశం ,తదితరులు పాల్గొనడం జరిగింది..



## శేరిలింగంపల్లి లో కొనసాగుతున్న కాంగ్రెస్, బిజెపి పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ బీజేవైఎం ఉపాధ్యక్షులు కార్తీక్ బాబు వారితో పాటు వారి అనుచరులు కూడా బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరడం జరిగినదిబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణ రావు సూచనలు,సలహా మేరకు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా , సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కొండాపూర్ డివిజన్ బీజేవైఎం ఉపాధ్యక్షులు కార్తీక్ బాబు ఇతర బీజేపీ , కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగినది. నియోజకవర్గ నాయకులను కలుపుకొని శేరిలింగంపల్లి లో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాను అని కార్తీక్ బాబు తెలియచేయడం జరిగినది.సహకరించిన బీ.ఆర్ ఎస్ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## యువత రహదారి ప్రమాదాల పై అప్రమత్తంగా ఉండాలి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

**అతివేగం, మద్యం మత్తులో డ్రైవింగ్, ఫోన్ వాడకం వంటి వాటికి దూరంగా ఉండాలి,**

**హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించాలి, ట్రాఫిక్ నియమాలు పాటించాలి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియువత దేశ భవిష్యత్తు కాబట్టి వారి ప్రాణాలను కాపాడుకోవడం ఎంతో అవసరం నేటి యువత ప్రమాదాల కు యువత నిర్లక్ష్యం, అతి విశ్వాసం వల్లే జరుగుతాయి, ప్రాణాలతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టాన్ని కలిగిస్తాయి. ప్రమాదాల నివారణకు యువత పాటించాల్సిన జాగ్రత్తలువేగ పరిమితి పాటించడం, స్పీడ్ లిమిట్స్ మించకుండా డ్రైవ్ చేయాలి, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో.మద్యం/మత్తులో డ్రైవింగ్ వద్దు, మద్యం సేవించి లేదా డ్రగ్స్ ప్రభావంతో వాహనం నడపడం ప్రాణాంతకం, దీనికి పూర్తిగా దూరంగా ఉండాలి.ఫోన్ వాడకం మానుకోవాలి డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ వాడటం వల్ల ఏకాగ్రత తగ్గి ప్రమాదాలు జరుగుతాయి.భద్రతా పరికరాలు వాడాలి ,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో సీట్ బెల్ట్ ధరించాలి.నియమాలు పాటించాలి జీబ్రా క్రాసింగ్ వద్ద దాటడం, కాలిబాటలను వాడటం వంటి ట్రాఫిక్ నియమాలు పాటించాలి.అవగాహన పెంచుకోవాలి: రోడ్డు భద్రతా నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి మరియు వాటిని పాటించాలి. జాగ్రత్తగా నడపాలి ముఖ్యంగా పొగమంచు, వర్షం వంటి సమయంలో అప్రమత్తంగా ఉండాలి. యువత దేశ భవిష్యత్తు కాబట్టి, వారి ప్రాణాలను కాపాడుకోవడం, సురక్షితమైన డ్రైవింగ్ అలవాటు చేసుకోవడం చాలా ముఖ్యం అన్నారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



## అమల్లోకి కొత్త కార్మిక చట్టాలు.. ఉద్యోగులకు టేక్ హోమ్ శాలరీ తగ్గుతుందా..?

కేంద్రం నూతన కార్మిక చట్టాలను అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. గత నెలలో వీటిని ప్రకటించగా.. అప్పటినుంచే అమల్లోకి వస్తాయని తెలిపింది. అయితే ఈ రూల్స్ వల్ల ఉద్యోగుల టేక్ హోమ్ శాలరీ తగ్గుతుందనే వార్తలు వస్తున్నాయి. దీంతో కార్మికశాఖ స్పష్టతనిచ్చింది. కేంద ప్రభుత్వం ఇటీవల కొత్త కార్మిక సంస్కరణలను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. పాత వాటిని పునరుద్ధరించి కొత్త వాటిని ప్రవేశపెట్టింది. వీటి వల్ల అన్ని రంగాల్లోని ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక భద్రత లభించనుంది. గిగ్ వర్కర్లకు కూడా ఇవి వర్తించనున్నాయి. పాత వాటిల్లో మార్పులు చేసి కొత్తగా తెచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లలో అనేక అంశాలపై ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ఈ లేబర్ కోడ్‌లలో ఉద్యోగి జీతం నుంచి పీఎఫ్, ఇతర వెల్‌ఫేర్ స్కీమ్స్‌కు ఎక్కువ మొత్తంలో వాటా వెళ్లేలా నిబంధనలు ఉన్నాయని కొంతమందిలో అయోమయం నెలకొంది. దీని వల్ల టేక్ హోమ్ శాలరీ తగ్గుతుందనే వార్తలు వస్తున్నాయి. దీంతో కార్మిక శాఖ తాజాగా క్లారిటీ ఇచ్చింది.